క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్ : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో132కేవీ టవర్ నిర్మాణ పనుల్లో భాగంగా చిల్పకుంట్ల, నూతనకల్, వెంకెపల్లి గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గురువారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

హామీలను అమలు చేయాలి



మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

మద్దిరాల : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలో గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మహాసభలో గ్రామశాఖ అధ్యక్షుడిగా కన్న వీరన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట గోపి, భాస్కర్, సైదులు, వీరన్న, ఉపేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు వర్గీకరించాలి

భానుపురి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించాలని బీసీ సంఘం నాయకుడు చెరుకు సత్యం అన్నారు. గురువారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ 23 శాతం అమలవుతుందని అన్నారు. 112 కులాలున్న బీసీల్లో ఆర్థికంగా, సామాజికంగా, సంఖ్యాపరంగా బలంగా ఉన్న 5, 6 కులాలకు మాత్రమే స్థానిక సంస్థల్లో అవకాశం దొరుకుతుందని చెప్పారు. ప్రధానంగా సంచార జాతుల వారు చాలా వెనుకబడ్డారని తెలిపారు. అందరికీ న్యాయం జరగాలంటే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బీసీల రిజర్వేషన్లను వర్గీకరించాలని కోరారు.

రూ.12వేలు ఆర్థికసాయం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని మహిళా కోలాట బృందానికి దుస్తుల కోసం గ్రామానికి చెందిన తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుడిపల్లి సోమిరెడ్డి–సులోచన దంపతులు, వారి కుమారుడు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డిలు గురువారం రూ.12,016 ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, కోలాట బృందం పాల్గొన్నారు.

పుస్తెలతాడు బహూకరణ

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామంలోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారికి గ్రామానికి చెందిన నూకల వెంకటేశ్వర్లు –పుష్పావతి దంపతులు రూ. లక్ష విలువ చేసే పుస్తెలతాడును బహూకరించారు. గురువారం పురోహితుడు ఇరువంటి సత్యనారాయణ శర్మకు పుస్తెలతాడు అందజేశారు.

కుల అసమానతలు లేని సమాజాన్ని నిర్మిద్దాం



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : కుల అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం కోసం ఐక్య ఉద్యమాలు చేద్దామని కేవీ పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు జరుగుతున్న కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా గురువారం పట్టణంలో సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కులాల మధ్య, మతాల మధ్య కొట్లాట పెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మదన్, భరత్, తేజ, గోపి, మల్లేష్, చరణ్, మహేష్, లింగయ్య పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కు పరామర్శ



పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మునగాల : మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం మునగాల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లో మంత్రిని పరామర్శించారు. పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాలే సామియేలు, పనస విజయ్, కొంపెల్లి వీరబాబు, గన్నా నరసింహారావు, దొంగరి అప్పారావు, కుదుముల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు.. మురుగు కూపాలు



తిరుమలగిరి 7వ వార్డులోని ఖాళీ స్థలంలో నిలిచిన మురుగు నీరు



ఇళ్లకు సమీపంలో పారుతున్న మురుగు నీరు

- చిన్నపాటి వర్షం వచ్చినా జనావాస ప్రాంతాల్లో నిలుస్తున్న నీరు
- ఆందోళన చెందుతున్న ప్రజలు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో చిన్నపాటి వర్షానికే ఖాళీ స్థలాల్లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. దీనికి తోడు డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇళ్ల మధ్యలోనే మురుగు నీరు నిలుస్తోంది. దీంతో దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమల తాకిడి ఎక్కువై విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

శివారు ప్రాంతాల్లో అధికం..

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని శివారు ప్రాంతాల్లో, మాలిపురం, నందాపురం, అనంతారం గ్రామాల్లోని శివారు ప్రాంతాల ఖాళీ స్థలాల్లో మురుగు నీటి సమస్య ఉంది. నీటి నిల్వల కారణంగా ఇళ్లు సైతం దెబ్బ తింటున్నాయి. చెత్తా, చెదారం, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో జనావాస ప్రాంతాల్లో విషపురుగులు సంచరిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఖాళీ స్థలాల్లో మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మురుగుతో ఇబ్బందులు పడుతున్నాం

మా ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో నిత్యం మురుగు నీరు నిల్వ ఉంటుంది. దీంతో ఈ ప్రాంతమంతా దుర్వాసన వస్తుంది. దోమలు, పందుల బెడద విపరీతంగా ఉంది. అధికారులు సమస్యను పరిష్కరించాలి.

– వెంకన్న, తిరుమలగిరి

పందుల బెడద అధికంగా ఉంది

ఖాళీ స్థలాల్లో మురుగు నీరు ఉండటంతో పందులు అధికంగా వస్తున్నాయి. పందుల బెడదతో పంట పొలాలన్నీ చెడి పోతున్నాయి. పందులను నిర్మూలించాలని మున్సిపాల్టి అధికారులకు ఫిర్యాదు చేశాము.

– అశోక్‌రెడ్డి, తిరుమలగిరి

న్యాయవాదులు విధుల బహిష్కరణ



చివ్వెంల : మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి



తుంగతుర్తిలో కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : హైదరాబాద్‌లోని నాంపల్లి బార్ అసోసియేషన్ సభ్యుడు ఎంఏ ఖలీమ్‌పై పోలీసుల దాడిని నిరసిస్తూ గురువారం సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. న్యాయవాదులపై పోలీసుల దాడులు రోజు రోజుకూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాది ఖలీమ్‌పై దాడి చేసిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల పరిరక్షణ చట్టం ప్రవేశపెట్టి, అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, వసంత సత్యనారాయణ పిళ్లై యాదవ్, బాణాల విజయ్ కుమార్, దాసరి వెంకటేశ్వర్‌రావు, జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, మారపాక వెంకన్న, ఎండీ షఫీ, పెండెం వాణి, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : నాంపల్లి కోర్టు న్యాయవాది ఎంఏ ఖలీల్‌పై పోలీసుల దాడిని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఎదుట న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడారు. నాంపల్లి కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాది ఎంఏ ఖలీల్‌పై మాదన్నపేటకు చెందిన పోలీసులు అకారణంగా దాడిచేసి గాయపరిచారని అన్నారు. ప్రభుత్వం న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జిల్లా కుమారస్వామి, ఫర్వీన్, బానోత్ ప్రతాప్, జిలకర చంద్రమౌళి, గుగులోత్ రాజారాం, బానోత్ సతీష్, వేల్పుల అనిల్‌కుమార్, వజీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరెకటిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



పండరినాథ్ రవీందర్



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు


సూర్యాపేట : పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో సూర్యాపేట ఆరెకటిక సంఘం (మాంసం దుకాణదారుల సంక్షేమం సంఘం) నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జమల్‌పురం పండరినాథ్, ప్రధాన కార్యదర్శిగా జమల్‌పురి రవీందర్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా కామ్లేకర్ శంకర్‌లాల్, జమల్‌పురి సజన్‌లాల్, ఉపాధ్యక్షుడిగా కె.విఠల్, కోశాధికారిగా సురేష్, సహాయ కార్యదర్శిగా కె.రఘుమోహన్, కార్యవర్గ సభ్యులుగా జమల్‌పురి రాజేష్, విజయ్, సంతోష్, శివ, శేఖర్, టి.శ్రీనివాస్, మహేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, రామచందర్, బాబీ, కృష్ణ పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కార్ నాగయ్య అధ్యక్షుడిగా..

సూర్యాపేట పట్టణ ఆరెకటిక సంఘం మరో నూతన కార్యవర్గాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని కబేలాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా కోయిల్‌కార్ నాగయ్య, ఉపాధ్యక్షుడిగా తింగిల్‌కార్ శ్రీనివాస్, జమల్‌పూరి బాలేశ్వర్, కార్యదర్శిగా సింకార్ చంద్రం, జనరల్ సెక్రటరీగా జమాల్పూరి సాయి, కోశాధికారిగా టింగిల్‌కార్ శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులుగా టి.నర్సింగారావు, టి.నరేందర్, ఆర్.సతీష్, శంకర్, టి.భానుచందర్, టి.వినిత్, జె.నరేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజు, నాగార్జున, లక్ష్మణ్, జహంగీర్, నాగరాజు, బాలాజీ, మనీ, దినేష్ పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గురువారం దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులు దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మొదటి రోజు దుర్గా మాత బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. –సాక్షి నెట్‌వర్క్



నాగారం : మాచిరెడ్డిపల్లిలో పూజలు



జాజిరెడ్డిగూడెంలో..



నూతనకల్‌లో..



తిరుమలగిరి పాత గ్రామంలో పూజలు చేస్తున్న భక్తులు

నేడు సహకార సంఘం సభ

నడిగూడెం : మండల కేంద్రంలోని రైతు వేదికలో నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభను శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆ సంఘం చైర్మన్ కొల్లు రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, నారాయణపురం, సిరిపురం, వల్లాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, త్రిపురవరం, పాలారం, చనుపల్లి గ్రామాల రైతులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రూ.10లక్షల విరాళం

అర్వపల్లి : కోడూరులో గ్రామస్తుల సహకారంతో నిర్మిస్తున్న శంభులింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి–చైతన్య దంపతులు గురువారం రూ.10లక్షలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాం పూర్తవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

విద్యార్థికి అభినందన

కోదాడరూరల్ : మిర్యాలగూడలో గత నెల 29న జరిగిన 22వ జాతీయ ఓపెన్ కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్‌కె.రషీద్ గోల్డ్ మెడల్ సాధించాడు. గురువారం స్థానిక పాఠశాలలో సోషల్ యాక్టివిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రషీద్‌ను ఎంఈఓ ఎండీ.సలీంషరీఫ్ అభినందించి సన్మానించారు.

చెన్నైలో బతుకమ్మ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్



చెన్నైలో బతుకమ్మ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : తమిళనాడు రాష్ట్రం చెన్నైలో జరిగిన తెలంగాణ బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమిళనాడు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శేఖర్‌బాబుతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బతుకమ్మ పండగ తెలంగాణ సంస్కృతి, సంప్రదయాలకు ప్రతీక అన్నారు. చెన్నైలో నివసిస్తున్న తెలంగాణ మహిళలు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, పానుగంటి నర్సింహారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు లింగయ్యయాదవ్, బుంగపట్ల యాకయ్య, మందుల బానుకుమార్, చెన్నై తెలంగాణ బతుకమ్మ సంబరాల కమిటీ అధ్యక్షుడు పరశురాములు, ఎస్‌కే.షఫీ, శ్రీనివాస్, గిరి, నర్సింహ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలోని జయ పాఠశాలలో..

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మ పాటలను పాడుతూ నృత్యం చేశారు. అనంతరం బతుకమ్మలను సద్దుల చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జిల్లా పద్మ పాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జయ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది

దేవాలయ కమిటీ ఎన్నిక

నూతనకల్ : మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ శంభులింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా చురుకంటి చంద్రారెడ్డి, వైస్ చైర్మన్‌గా బత్తిని లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి అంజయ్య, కోశాధికారిగా కొమురెల్లి విఠల్‌రెడ్డి, కార్యదర్శులుగా ఉప్పుల రాజలింగం, జక్కుల ఉప్పలయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాప రవికుమార్, తీగల గిరిధర్‌రెడ్డి, యాస ముత్తారెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, అనంతుల వెంకన్న, ఇమ్మారెడ్డి లింగారెడ్డి, యాస శ్రీనివాస్‌రెడ్డి, బండల్లి సాగర్, దేవిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

ఆత్మకూర్(ఎస్) : వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని టీపీయూఎస్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు తీకుళ్ల సాయిరెడ్డి అన్నారు. గురువారం నెమ్మికల్లులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 6 వరకు ఓటరుగా నమోదుకు గడువు ఉందని అన్నారు. మార్చి 2024 నుంచి రిటైర్డు అయిన ఉపాధ్యాయులకు కూడా ఓటుహక్కు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నామాల వీరయ్య, శేరి శ్రీనివాస్ రెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు డిజిటల్ కార్డు సర్వేకు సహకరించాలి



సూర్యాపేట : డిజిటల్ సర్వేను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



తిరుమలగిరిలో..



పెన్‌పహాడ్ : నాగులపహాడ్‌లో..

సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ సర్వేకు ప్రజలు సహకరించి కావలసిన వివరాలు అందివ్వాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 37వ వార్డు డిజిటల్ సర్వే పైలట్ ప్రాజెక్టుకు ఎంపికై నందున గురువారం ఆమె ఆ వార్డులో సర్వేను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వేణుమాధవ రావు మాట్లాడారు. ఈ సర్వేలో ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలు ఇచ్చి ఫొటో దిగాలన్నారు. ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాల విషయంలో డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బైరు శైలేందర్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఆర్ఐ శ్రీధర్, ఎండీ.గౌసుద్దీన్, ఆర్.ప్రసాద్, ఇండ్ల మనోజ్, ఖదీర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు, 9వ వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రేణుక గురువారం ప్రారంభించారు.కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీఓ లాజర్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు డిజిటల్ కార్డు ప్రామాణికం

పెన్‌పహాడ్ : రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించడం కోసమే ప్రభుత్వం కుటుంబ డిజిటల్ కార్డు రూపకల్పనకు శ్రీకారం చుట్టినట్లు ఆర్డీఓ వేణుమాధవ్‌రావు తెలిపారు. నాగులపహాడ్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా గురువారం గ్రామంలో చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కుటుంబ డిజిటల్ కార్డు ప్రాధాన్యతను వివరించి పలు అంశాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు. అర్హులైన వారందరూ ఒకేకార్డు ద్వారా సేవలు పొందడం కోసమే డిజిటల్ కార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట, పెన్‌పహాడ్ తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ సంజీవయ్య, ఆర్ఐలు రంజిత్‌రెడ్డి, అజీజ్‌ఉన్నిసా, స్వప్న, శ్రీనివాస్, ఎంపీఎస్‌ఓ రాధా, సీనియర్ అసిస్టెంట్ రాధా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతు అమరవీరులకు నివాళి

నూతనకల్ : ఉత్తరప్రదేశ్‌లో కేంద్ర మంత్రి కాన్వాయ్ తొక్కిసలాటలో రైతులు, జర్నలిస్టులు మృతి చెందిన అక్టోబర్ 3ను నిరసిస్తూ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో చిల్పకుంట్లలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్‌రెడ్డి మాట్లాడారు. రైతుల పోరాటాలు వృథాకావని, వారి ఆశయ సాధన కోసం పోరాడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కూసు సైదులు, బొజ్జ శ్రీను, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, కూసు రాంబాబు, సామ వెంకట్‌రెడ్డి, జటంగి లింగయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

కోదాడరూరల్ : ఢిల్లీ రైతు ఉద్యమంలో అమర వీరుల సాక్షిగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ దొడ్డా వెంకటయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో అమరులైన రైతులకు గురువారం కోదాడలోని రంగా థియేటర్ సెంటర్‌లో వామపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీను, వి.నరసింహారావు, ముత్యాలు, ఉదయగిరి, బొల్లు ప్రసాద్, కామళ్ల రవి, దాసరి శ్రీను, గోపి, నరేష్, చరణ్, శ్రీను పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల గుర్తింపు

అర్వపల్లి : 2025–26 సంవత్సరానికి గాను మండలంలో చేపట్టనున్న ఉపాధి హామీ పను ల గుర్తింపు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. అడివెంలలో ఎంపీడీఓ తుమ్మల పవన్‌కుమార్ ఉపాధిహామీ సిబ్బందితో కలిసి పర్యటించారు. వరద కాలువల నిర్మాణం, డ్రెయినేజీ పూడిక తీత, రోడ్ల నిర్మాణం తదితర పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు యాదమ్మ, నాగమణి, దీపిక, ఫీల్డ్ అసిస్టెంట్ గంగ పాల్గొన్నారు.



కాలువను పరిశీలిస్తున్న సిబ్బంది

ఈదురుగాలులు, వర్షం.. నేలవాలిన పంటలు




తుమ్మలపెన్‌పహాడ్‌లో నేలవాలిన వరిపొలం



ఏనుబాములలో..

ఆత్మకూర్ (ఎస్) : మరో 15 రోజుల్లో చేతికి వచ్చే వరి పంట బుధవారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలు, వర్షం తాకిడితో నేలకొరిగింది. మండల పరిధిలోని పాత సూర్యాపేట, శంకన్న గూడెం, దుబ్బ తండా, ఏనుబాముల, ఆత్మకూరు, కందగట్ల, తుమ్మలపెన్‌పహాడ్ తదితర గ్రామాల్లో ఈదురు గాలులు, వర్షం రావడంతో వరిపంట పొలాలు నెలకొరిగి ధాన్యం రాలిపోయింది. ఆయా గ్రామాల్లో పదుల ఎకరాల్లో వరిపొలాలు నేలకూలడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

తుంగతుర్తి : తుంగతుర్తి మండలంలో బుధవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో వరి పంటలు దెబ్బతిన్నాయి. తుంగతుర్తి, కొత్తగూడెం, అన్నారం తదితర గ్రామాల్లో వరిచేలు పూర్తిగా నెలకొరిగాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు.



పాతసూర్యాపేటలో..



తుంగతుర్తి : కొత్తగూడెంలో..

మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

అర్వపల్లి : మాదకద్రవ్యాలు, గంజాయి నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కళాకారుల బృందం సభ్యులు కోరారు. గురువారం జాజిరెడ్డిగూడెంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిషేధం, గంజాయి నియంత్రణ, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన న్విహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, సాంస్కృతిక సారథి కళాకారుడు ఈర్ల సైదులు, విక్రం, సతీష్, సమ్మయ్య, కిరణ్, సారథి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : సైబర్ నేరాల నియంత్రణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఎం.ఐలయ్య అన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై గురువారం మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు, యువతి, యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ లాటరీలు, బహుమతులు గెలిచారని వచ్చే ఫోన్‌కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఏటీఎం, ఓటీపీ వివరాలను బహిర్గతం చేయవద్దని అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. పలు అంశాలపై పోలీసు కళాబృందం సభ్యులు ఆట, పాటలతో ప్రజల కు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్రీనివాస్, లింగయ్య, వీరునాయక్, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, చారి, నాగార్జున పాల్గొన్నారు.